చావుతెలివిగల నిర్ణయం

ఆరోజు శనివారం. అయిదింటికాకా ఆఫీసులోనే వున్నాను. అప్పుడు బయలేరి కాస్సేపు అటూ ఇటూ తిరిగి ఆరయే సరికి ఫ్లోరాంఘాంలోని O_2 ఎక్స్‌ప్రెస్ బస్ స్టాండ్ దగ్గర క్యూలో నుంచుని ఈజెనింగ్ పేపరు విప్పాను. పాయంత్రం అరయినా ఇంకా ఎండ తగ్గలేదు. విపరీతమయిన చెమట బాగానేస్తోంది. బొంబాయిలో ఎండ అంత తీవ్రంకాకపోయినా చెమటమటుకు అపరిమితం.

క్యూ చాలా పొడుగ్గా వుంది. 10, 15 నిముషాలదాకా నాకు బస్సు దొరకదు. తిరిగ్గా పేపరు చదువుతున్నాను. ఉన్నట్టుండి, "ఒరేయి కృష్ణా" అన్న కేక వినబడింది. పక్కగా టాక్సీ ఆగింది. అటు చూశాను. టాక్సీలోంచి ఆల బయట పెట్టి పిలుస్తున్నాడు రాజు. పక్కన భార్యతోడా కూచునివుంది. క్యూలో నుండి నే విడిచేశాను. వాడు అలుపు తెరుచుకుని బయటకు వచ్చాడు. నా దగ్గరకువచ్చి నా బట్టపట్టుకుని. "ఏడికాళావుతేరా వాజమ్మా, నడు, టాక్సీ ఎక్కు. ఊఁ," అని గదిమి లాక్కొచ్చి టాక్సీలో కూచోబెట్టాడు. టాక్సీ కదలగానే అవిన పలకరించింది, "ఏమండీ! అసలు కనపడడం మానేశారేం" అని. "వాడి కక్కడ కనిపిస్తాడే! ఒంటిపిల్లి రాకాసిలా, ఆఫీసూ రూమూ, రూమూ ఆఫీసూ మూ. ఏంరా! ఆఫీసులోజుల్లా నరి. కనాదివారాల్లో ఎక్కడ ఏడుస్తున్నావురా?" వాడు విరుచుకుపడిపోతున్నాడు. నిజమే. సమాధానం చెప్పటం అనవసరం. పడదాం, పడదాం అనుకుంటూ నే మూడునెల్లు గడిచిపోయినై. సంవత్సరం క్రితందాకా వాడూ నేనూ ఎంత దగ్గరగా ఉన్నామో ఇప్పుడంతా దూరంగా ఉండటం నిజంగా ఆశ్చర్యం గానేవుంటుంది. అయినా వాడు పళ్ళి చేసుకొచ్చి ఎక్కడో సయాన్‌లో కాపురం పెట్టాడు. నేను న్న వోర్లీనుంచి ఆ సయాన్‌కి పోవాలంటే యోచనే. అక్కడికి వాడు కాపురం పెట్టిన ఈ ఏడాదిలో రెండుమూడుసార్లు వెళ్ళాను.

వాడేగో గింజుకుంటున్నాడు. చేతులు తిప్పేసి అవిడకేదో అల్టిమేటం ఇచ్చేస్తున్నాడు. నా కర్తవ్యంలేదు నా కిబాళ్ళి యింటికి చేరే ప్రాప్తి లేదనీ, వాడితో పాటు సయాన్ పోతున్నానని, రాత్రి అక్కడ భోంచేసి, పడుకుని పొద్దున్నే ఏ తెలుగు నిజమాళ్ళో పోతున్నానినీ. ఇక తప్పదు అనుకున్నాను.

టాక్సీ క్రాఫర్డు మార్కెట్ మలుపు తిరిగింది. ఏదో పిచ్చాపాటి మొదలెట్టాం. స్నేహితులూ ఉత్తరాలూ వగైరా. వాడిని చూస్తున్నకొద్దీ, వాడి మాటలు వింటున్నకొద్దీ, వాడిలో ఏదో మార్పు కొట్టొచ్చినట్టు కనపడుతోంది నాకు. లాజెక్కుతున్నాడు. మాటలూ, మాట్లాడేతీరూ, ఏదో జీవితాన్ని మనం తేలిగ్గా తీసుకుంటున్న వాడివి లాగా ఉన్నాయి. సంవత్సరం క్రింటట వాడికి ఎంతో దగ్గరగాఉన్న నాకు, వాడిలో యీ మార్పు తీసుకొచ్చింది ఫ్లెగేమని అని మీంపడంలో పొరపాటేం లేదనుకుంటాను.

"ఏరా! నాన్నగారి దగ్గరనుంచి ఉత్తరాలు వస్తున్నయ్యా?," అన్నాను. "ఆ! వస్తూనే ఉన్నయి" అన్నాడు నొంతుమార్చి. "ఏం? మాట పెగల్దం లేదేం?", అన్నాను. వాడి భార్య (అవిడ చేరు మరీలనుకుంటాను) అందుకుని వస్తూత, "ఎందుకు పెగల్దుండీ! మామగారు యింటికి వచ్చెయ్యమని ప్రతి ఉత్తరంలోనూ రాయుట మే. మరి, వీరికి బొంబాయికన్నా వచ్చినచోటు యీ భూమి మీద లేదాయే. గిరాకు తెలియం లేముం దండీ?" అంది. అవును. పాపం ఆ మహలాయనకుఉన్న ఒక్కకొడుకూ యిలా దూరదేశంలో ఉండటం పెండిట్నుంచీ యిష్టం లేదు. మరి వీడిది చిన్నప్పట్నుంచీ మంకుపట్టు. బొంబాయిలో బాంకు ఉద్యోగం రావడం తరవాయి. మూటాముల్లే పట్టి లేచిపోయాడు. వస్తూనే నాకు ఉత్తరం రాశాడు. నే నప్పటికే ఒక షిప్పింగ్ కంపెనీలో పనిచేసుకుని, వోర్లీ లో రూము సంపాయించి స్థిరపడ్డాను. ఓరోజు పొద్దున్నే తయారు పేరు. అంతే మళ్లీ రెండు సంవత్సరాల తరవాత పిల్లి కోసం వెళ్ళాడు యింటికి. మళ్ళీ రెండుసార్లు నేను ఊరెళ్లినప్పుడు ఆ ముసలాయన మా యింటికి వచ్చి గోలకొట్టాడు. నేను మటుకు ఏం చేయగలను?

ఉన్న రెండేళ్లలోనూ వాడూ నేనూ ఎంతో సన్నిహితం అయాము. నా రూములో నే ఉన్నాడు. ఇద్దరం ఒక్కసారి ఆఫీసుకు వెళ్తేవాళ్లం. కలిసి తిరిగి వచ్చేవాళ్లం. నాకే "పై" నచ్చుతుందో వాడికి అది నచ్చేది. వాడికి బావుండినది నేనికూ వాడికు బావుండేది కాదు. వచ్చిన మొదటిసెల్లోనే బొంబాయిలో మాటాడాల్సినవన్నీ తిప్పి మాటాడేశాను.

* * *

"యదవా! రోజో గాడీ" అన్నాడు రాజు టాక్సీవాడితో. టాక్సీ ఆగింది. సయాన్ రోడ్‌మీద ఉన్న బిల్డింగ్‌లో ఉంది వాడి ఫ్లాట్. చిన్నదయినా చాలా బాగుంటుంది. నూటయాభై రూపాయలు అద్దె యిస్తున్నాడు. ఇవిడ తాళం తీసింది. లోపలికెళ్ళాం. "క్రిసుతీ! యిదగో, పిడికెడన్నా పేడి పేడి కాఫీయా, కోకోనో తెచ్చియ్యి. ఏంరా? ఏం తీసుకుంటావు?" అన్నాడు వాడు లోపలికి వెళ్ళాడో లేదో. "నాకేమీ వద్దు గాని, ముందు నేను స్నానం చేయ్యాలి," అన్నాను కుర్చీలో కూలబడుతూ. "అవునవును. పాయంకాలం వచ్చి గోలకొట్టాడు. నేను మటుకు ఏం చేయగలను?

తెల్ల వెంట్రుక లుండవు

(GOVT REGD).

రంగులనుచూచి మోసపోవద్దు, అది శాశ్వతికము. మా నువానవ "విశ్వకళ్యాణ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది. 50 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనమునిచ్చును ఉన్నాదము, తలనొప్పి వగైరా జబ్బుల నాశనియగు. "జ్ఞానకళ క్రీమ్"ని పంటిచూపును వృద్ధి చేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసాకు. 5/- 8 సీసాలకు. 12, సగము నెరసివుంటే ఒక సీసాకు. 6/- 8 సీసాలకు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసాకు రు. 7/- ఇ 8 సీసాలకు రు. 18/- ఇ వని చేయలేదని బుజువుపర్చిన పూర్తి నిరామ్మ వాపసు చేయబడును. కోరినవారికి వ్రాయ.

MODERN DRUGS CORPN.
(106) P. O. Pakribardwan (Gaya)

ఎస్. వి. ఎస్. శాస్త్రి

★ నాకు తెలిసిన నిర్మల ★

పన్నూనే నీకు నీళ్ళాడ్డం అలవాటు కదూ! సరే. సుశీలా! పీడిని సిటీలో ముంచే ప్రయత్నం చెయ్యి మంటు," అన్నాడతడు నీరియస్‌గా. "అవునండీ! మరి మీరు స్నానం చెయ్యాలేమిటి? చచ్చే చెమట పోస్తున్నా. స్నానం చెయ్యండీ అంటే, యిస్తాడా, అని నీరదపడేవాళ్ళను బిమ్మల్ని చూశాను. పడండి. మీరుగూడా స్నానంచేద్దురుగాని అంది అబిడి తెచ్చి పెట్టబడ్డ కోపంతో. తప్పనిసరి అయినట్లు వాడూ లేచాడు స్నానం చెయ్యటానికి. వాడిని యీమాత్ర మయినా కాస్త అదుపులో పెట్టున్నందుకు అబిడిని మనసులో అభినందించాను.

రాత్రి తొమ్మిదయినకొద్దీ భోజనాలు చేసేశాను. అబిడి వంట చాలా చక్కగా చేసింది. కేయింటిన బంగాళాదుంపలు, వంకాయ వాపుపెట్టేవబ్బట్టి, కెల్లపు అవకాయ, ఘుమఘుమలాడిపోవారు. కమ్మటి పెరుగూ—యింతకన్న యీ బొంబాయి బ్రహ్మచారి కోరదగింది ఏమంటుంది అని పించింది.

మాకు బయట బాల్కనీమీద పక్కలు వేసింది అబిడి. అబిడికి తెలుసు. ఎప్పుడు నేను బాల్కనీకివచ్చినా నేమీద్దరం అలా బయట పక్కలమీద పడుకోవల్సిందే, రాత్రంతా అరుస్తూనవ్వాల్సిందేనని. పక్కమీద నడుంవాల్చి జేబులోంచి సిగరెట్ పాకెట్ బయటికితీశాను. వాడు పక్కపడుకుంటున్నవాడు అ మాం తం వచ్చి, "ఒకటియ్యంపావు. అబిడని పడుకోపి చూసిందంటే తంతుంది" అని పెట్టిలాక్కున్నాడు. నేను నవ్వాను. లోపల అబిడి లైటు ఆర్పేసి పడుకుందని తోచిం తిర్వాతి లోపల్నుంచి అగ్గిపెట్టె తీసుకొచ్చి యిద్దరం సిగరెట్లు వెలిగించాం.

పదినిమిషాలు ఎవరం మాట్లాడలేదు. వాడే అన్నాడు నెమ్మదిగా, "నిర్మలని మళ్ళీ కలిశావా యీమధ్య?" నాకుండే కొట్టుకోవటం ఆగిందనిపించింది. నిర్మల... ...అవును... నిర్మల... నిర్మల పీడికింకా జ్ఞాపకం ఉందీ! మరి... యిదేమిటి? నేను వాడితో ఉన్న యీ మాకుంటలనేళ్ళూ, వాడికి నిర్మల జ్ఞాపకం ఉందని, అడలు ఉంటుందనీ నాకక్కడా తట్టనైనా లేదే! కాని, పీడు యిప్పుడే కొత్తజీవితం ప్రారంభించాడు. పాతది మర్చిపోవడానికి కొంతకాలం పడుతుంది. అలా సమాధానం చెప్పుకున్నాను.

* * *

రోజు అప్పటికి బొంబాయివచ్చి వీడాడి బాటం దనుకుంటాను. అప్పటికే బొంబాయి వాతావరణం బాగా వంటపట్టింది వాడికి. పులస్, ట్వీడుసూట్లు తప్పితే యింకోటి కట్టడం మా నేశాడు. పన్నూపన్నూ ఒకపెయ్యి యీ పాయిలు యింటేదగ్గర్నుంచి తీసుకొచ్చాడు. అవి పాతికరుపాయలూ కట్టు పెట్టి మేలిదైతే గుడ్డలు కొన్నాడు. వచ్చే మూడోంటిలా లాండ్రీకి, చేకపాకీ పెట్టున్నాడా అనిపించేది. ఎర్రగా పొడుగా ఉండేవాడేకాదు. దొరబాబులా తయారయేవాడు పొద్దున్న, సాయంకాలమూ.

ఏదో ప్రేమకలాపంలోకి దిగుతాడేమో అన్న అనుమానం లేకపోలేదు నాకు మనసులో. ఎందుకంటే—మనుపల్లా, నేమ శనివారం యింటికి వచ్చేసరికి పీడు గుడ్రు కొట్టి నిద్రపోతుండేవాడు. అలాంటిది, శనివారం మధ్యాన్నాలు మాయమవడం ప్రారంభించాడు. ఎక్కడికో వెళ్ళానని వాడు. లేకపోతే బాంక్‌లో పని ఉన్నానని వాగు. అంతకుముందు వాడూ నేను కలిసి చూసేవాళ్ళం ఏసినిమా అయినా. ఇప్పుడు వాడు నాతో వచ్చి చూసిన సినిమా లేలేవు. సంగతేమిటో తెలుసుకుందామని నేను ప్రయత్నం చేసేలోపల జానంతిటకి బయటపడింది వ్యవహారం. కాని అప్పటికే చేయి దాటిపోయింది.

ఆ శనివారం కాస్త పనుండి ఆఫీసులోనే ఉండిపోయాను నేను నా లంగిటి దాకా. అక్కడనుంచి సరాసరి "ఎరోజ్" థియేటరుకు వెళ్ళిమళ్ళాడు ఆ రుగంటలాటకి రెండు టిక్కట్లు కొనుక్కొని, "బ్రెకీస్"లో కాఫీ తీసుకుని మెరెన్ డ్రైవు నీరుగా నడుచున్నాను. బల్లటగాలి వేస్తోంది. నా నుంచు ఒక జంట నడుస్తోంది నేనేవేసుకొని. నా కెంతోసేపు పటలేదు వాళ్ళలో రాజును గుర్తుపట్టడానికి. ఆ అమ్మాయి ఎవరో గాని వాకెక్కడా చూసిన గుర్తు లేదు. ఇంతలో రాజు పక్కకి చూస్తూ నన్ను చూడి నే చూశాడు. మొదటంలో ఏమాత్రం తొట్రుపాటు లేకుండా, "అరే కృష్ణా" అన్నాడు. నేను నిలబడ్డాను. వాడు ఆ అమ్మాయితో గూడా దగ్గిరికి వచ్చాడు. వచ్చి, ఆ అమ్మాయితో, "నిర్మలా! Meet Krishna My friend, Philosopher, guide and what not," అని నన్ను వాడంకో తిరిగి, "కృష్ణా! This is Nirmala Mehta, my colleague" అని పరిచయం చేశాడు. ఆరోజు నాకలాకనపడ్డ నిర్మల నాకింకా కళ్ళకు కట్టేటట్లుగా ఉంది. అంతటి సౌందర్య వతిని నేను బొంబాయిలో చూడకపోలేదు. కాని ఆమెలా తన అందం వ్యక్తీకరించగల్గిన వాళ్ళు నాకు కనపడలేదు. ఆ విద్య నిర్మలకి బాగా తెలుసు. తను ఎలా మాస్తే, ఎలా నవ్వితే, ఎప్పుడు సిగ్గుపడితే బాగుంటుందో ఆమెకి తెలిసినట్లు యితరులకి తెలియదనుకుంటాను. ఏమయితేనేం నాకు అనిపించిందల్లా యిదేగా! వీడికి పొరకపడితే అద్భుతంతక్కువ పని నూత్రమే. తరువాత నేను ముగ్గురం కలసి మాట్లాడుకుంటూ నడిచాం. నిర్మలకి మాట్లాడటం కూడా బాగా తెలుసునని తెలుసుకోగలిగాం ఎంతోసేపు పట్టలేదు నాకు.

నాకు తెలిసిపోయింది తెలిసిం తిర్వాతి వాడికి ఏడ్డంకి లేకపోయింది. రెండు మూడుసార్లు గడికి తీసుకొచ్చాడు ఎంతో చక్కగా మాట్లాడింది ఉన్న కొద్దిసేపూనూ. వాడుకూడా నా కయిష్టంకాదని తెలుసుకున్నాడు. "నిర్మలా నేనూ నినిమాకి వస్తున్నాం. వస్తావా నీవుకూడా?" అనేవాడు. నేనువద్దుతూ, "ఏడికాస్. నా మానాబడి నువ్వేదవకా మెంగుకుకో నిర్మల చెయిస్ చేస్తూ ఉంటుందిగాని పోయి, త్వరగా యింటికి



గొంతు నొప్పి
శమనానికి
పెప్స్‌ను సేవించుడు

గొంతునొప్పి, దగ్గులు, జలుబులు, ఇన్ఫ్లుయంజా మరియు రొమ్ముకమిడినపుడు దరి తీస్తుంది— మీరు కనీసం పెప్స్‌ను సేవించనిపోకే. పెప్స్‌లో శమకర, అంటి సెప్టిక్ ఔషధ పదార్థములు, గుంటెలు-ఊపిరితుంత్రాలలో పోయగా వాచ్చు, కఫమును నలువైపుల మందులో గూడిన పెప్సు శమకవస్తువు. దాక్టరు పెప్సు సిఫారసుచేసినయెడల పనికర కీమతులు ఇంకు లేవు.



PEPS

పెప్స్ గొంతు మరియు గుండెల అంటి సెప్టిక్ పిల్లలు

FPT-40-TEL

సోల్ ఏజెంట్లు: దాదా & కో. 56, సైప్పనాయక్ స్ట్రీట్, మద్రాసు-3.

ఏదు," అనేవాణ్ణి. అంతేగాని నేనన్నదూ వాడిని కూచోబెట్టి, "యిదిమిటి? నువ్వా మెను పెళ్లి చేసుకోదల్చుకున్నావా?" అని సీరియస్‌గా అడగలేదు. ఎందుకంటే, వాడికీ తెలుసు. నాకూ తెలుసు—ఈసుజరాతీ పిల్ల కన్న మంచిపిల్ల వాడికీప్రపంచంలో దొరకదని. వాల్లిద్దర్నీ కూర్చుటంకన్న నేనుచేయ గలిగే మంచిపని యింకోటి లేదనిపించింది.

కాని కార్యాన్యం దక్కలేదు. ఒక రోజుపొద్దున్నే వాడూ నేనూ కాఫీ తాగు తున్నాము. రాత్రి వాడు చాలా అలస్యంగా వచ్చాడు. కళ్ళు ఎర్రగా ఉన్నయి. నేనన్నాను యదాలాపంగా "రాత్రి చాలా అలస్యంగా వచ్చినట్టున్నావు. నిర్మలా నువ్వూ నీనిచూకోల్లోరాళ్ళే" అని. "దయచేసి నిర్మలమాట నాదగ్గరప్పత్తుదురా." అన్నాడు ఎక్కడ్నుంచో మాట్లాడుతున్నట్టు. నాకు కోపమాటలాదేసు. అంతే. ఏసంగతీఅడక్క మునుపే లేచి వెళ్లి పోయాడు.

సాయంకాలం వస్తూనే, "కృష్ణా! నేను కొలుతీసుకుని యింటికివెళ్ళిపోతున్నానురా. తుమించు. నేనుయిప్పుడు నీకేం చెప్పేస్థితిలో లేను." అన్నాడు వాడు తిలవంచుకొని. రాత్రి వాణ్ణి మెయిలెక్కించి వచ్చాను.

వాడు వెళ్లినమర్నాడోరోజు సాయంకాలం "జెర్రీస్"లో కాఫీతాగుతున్నాను. రోడ్ మీద టాక్సీఆగింది. అందులోంచిదిగి నిర్మల పరాపరి వాదగ్గరకు వచ్చింది. "మీతో మాట్లాడాలి. ఒకసారి వాణ్ణి వాయింటికి రాగలరా మీరు?" అంది. నేను యంత్రంలా వెళ్లి టాక్సీలోకూచున్నాను. నాకు వాళ్లి గోడవేమీ తెలియనట్టుగా "రాజా లీవుతీసు కొని ఊరెళ్లాడు. తోందరలోనే రావన్నను కుంటాను" అన్నాను. "అవా" అంది నవ్వుతూ.

టాక్సీ ఆగింది. దిగి ఎదురుగా కేడుతున్న బిల్డింగ వాలుగా అంతస్తులో వాళ్ళఫ్లాట్‌లో ప్రవేశించాము. అప్పుడుగాని నాకు తెలియ లేదు—నిర్మల చర్చిగేట్ రిక్లమేషన్‌లో ఉందని ఏమంత అడంబరంగా లేకపోయినా హాయిగల్గించేటట్టుగాఉంది ఫ్లాట్. ప్రవేశించ గానే కూచోమంచెప్పి లోపలికివెళ్లి టీ తీసు కొచ్చింది. టీ తాగుతూ "మీరోక్కరే ఉంటున్నారా యింతఫ్లాట్‌లోనూ?" అన్నాను. "లేదు, లేదు. నేనూ, జాన్నూ, అమ్మా, కెరెలూ ఉంటాము. వాళ్ళందరూ బయటికి ఊరెళ్ళారు యిప్పుడే. అయినా యీఫ్లాట్ మా స్వంతం కాదు. యీబిల్డింగ్ మాచిన్నాన్నగారిది. ఆయన దయతెల్పి మాకీ ఫ్లాట్ యిచ్చారు." అంది అతిగాడంబరంగా నవ్వుతూ, "ఓహో" అన్నాను. ఉన్నట్టుండి నవ్వుతూ నాకళ్ళల్లోకి చూసి అంది, "నాగురించి రాజా మీకు చాలా చెప్పాడను కుంటాను. నేనంటే మీకు చాలా దురభి ప్రాయంకలిగి ఉండాలి" అంది. నేను, కాసేపూరుకొని "నాకు రాజా ఏమీచెప్పు లేదు. మీరు ఏదో దెబ్బలాడుకున్నారని మాత్రమే నాకుతెలుసు. అయినా యిలాంటి కలహాలు సహజమేగా. మళ్ళీ మీఅంతట మీరే సర్దుకుంటారు." అన్నాను నవ్వుతూ. ఆమెనవ్వడం మానేసింది. నెమ్మదిగా మాట్లాడసాగింది.

"లేదు. ఇక నేనతన్ని కలుసుకోలేనేమో డా, ఎందుకో చేపే మీరు నన్ను సహ్యించు కుంటారు. కాని గత్యంతరం లేదు. ఏం చెయ్యనుగే నిజమే. నేనతన్ని ప్రేమించాను. అతని ఆశలన్ని నామీదనే ఉన్నయ్యని కూడా తెలుసు. కాని నేనతన్ని పెళ్ళిచేసుకుని ఎల్లకాలం అతనితో ఉండలేనని చెప్పటానికి నివారిస్తున్నాను. ఎందుకంటే...అవును ఎందుకంటే అతను నేననుకున్నంతతెబ్బున్న వాడుకాదు. మొదట్లో నేనతన్ని కలుసు కున్నప్పుడు అలాంటి వాడిలాగనే నేను వేచిఉన్నా పనిపించింది. నా కన్నీ ఆశలున్నయి. నాకుండిడం సహజం. దేవుడు నాకిచ్చిన అందం ఒక మామూలువనిపి సామ్యవడానికి నామనస్సుఒప్పుకోదు. నేనది భరించలేను. అది నాదురదృష్టాయంకాదచ్చు. నేనేం చేయలేను. రాజాను పెళ్లి చేసుకుని అతనితోపాటు రోజూ ఆఫీసుకుపోతూ, పిల్లల్ని కనిపెంచేందుకు నేనాప్పుళ్ళో లేను. నాకూ నా అందానికి సంఘంలో ఒకస్థానం కల్పించేశక్తి లేప నేనింకొకరిని పెళ్ళి చేసుకోడం అసంభవం. ఎందుకంటే నాకు తెలుసు నా విలువ. రాజా జీవితం భగ్నం చేశానని మీరనుకోవచ్చు. కాని పెళ్ళి చేసుకుని యిద్దరి జీవితాల్ని అధోగతిపాలు చేయడం నాకిష్టంలేకపోయింది. నాకన్ను అతనికి, రాజాకు నన్నుభరించే శక్తిలేదు. ఇదే రాజాతో చెప్పాను. మీ కీసంగతంతా ఎందుకు చెప్తున్నానంటే రాజా నన్ను పూర్తిగా అపార్థం చేసుకున్నాడని తెలుసు కున్నాను. వీలయితే, అవసరమని తోస్తే అతన్ని మరిపించండి. అంతే నేను కోరేది. తుమించండి. మిమ్మల్ని చాలాసేపు హూర్వో చెట్టాను." అని లేచి నుంచుంది. నేను నిట్టూర్పు విడిచి ఆమెకు థాంక్స్ చెప్పి బయటకు వచ్చాను. నేనామెను మనసులో తిట్టుకోలేదు. ఆమె నిష్కల్మషంగా మాట్లాడింది.

నిర్మల బొంబాయిలో పుట్టింది. బొంబా యిలో పెరిగింది. రోజూ ఆఫీసుకు వస్తూ పోతూ మిలమిల్లాడే మెర్సిడెస్ బెంజ్ కార్లను చూస్తుంది. బాటిలో మనుషుల్ని, వాళ్లి బట్టల్ని, వైభవాన్ని కళ్లెదిండా చూస్తుంది. కళ్లు చెదిరిపోయే పోకేసుల్ని, డబ్బుతో కొనగల వస్తువుల్ని కూడా చూస్తుంది. అవి పొందటానికి తనకి హక్కు లేదనుకోవటం అమె ఓర్వలేదు. ఎందుకంటే యిది బొంబాయి. నువుషుల్నేకాదు వాళ్లి మనసుల్ని కూడా మార్చగల శక్తినిలది. ఆమె చెప్పింది నిజము. అందుకు సంతోషించాను.

రెణ్ణెల్ల తరువాత రాజాపెళ్లి కుంకుమ వచ్చింది ఊర్నించి. పెళ్లికి వెళ్లాను. పెళ్లి హడావుడి నల్లగా ఉంటే ఏంటో పళ్లెత్తియితే ఏంటో కావలసిన సంబంధం. కట్నం మోపెడు. పెంటరి గేటప్పటికి రాజా పెళ్లాన్ని తీసుకుని బొంబాయి వచ్చి కాపురం పెట్టాడు.

* * *

మీకెట్టు దురదృష్ట కాల్పింది మేలిని. ఉలిక్కిపడి పక్కకి చూశాను. "నిర్మలను కలిశావా" అని అడిగిన సన్నాసి గుర్రుపడి నిద్రపోతున్నాడు. అప్పుడుగాని గుర్తుకు రాలేదు—అప్పటికి యిప్పటికి నిర్మల కనపడ లేదని. ★

రవి టాయ్‌లెట్స్ అందమును, వర్చస్సును

రవి గ్లిసరిన్ సోప్:—అన్ని కాలములలో, సుశ్శ్యంగా వేసవికాలములో బాడదిగివది. శరీరమునుమృదువుగను, కాంతినుఉంచును.

రవి టెల్కటబుల్ హేరాయిల్:- శిరోజములను విస్తారంగా పెంపొందించును. దానిదక్కిని సుగంధమైన సువాసన అందరికి ఆనందము కలుగచేయును.

రవి స్నో:-ముఖవర్చస్సును కాపాడి, విలాసమును పెంపొందించును. పోర్ పేకెట్లు:- ది మ్యూస్టార్ & కంపెని, 10, వైద్యనాథ పెందలిపిధి, తంబియోర్ పేట, మద్రాసు-21.